**మంచిమాట**

అకారణంగా ఒక వ్యక్తి నీ మీద ప్రేమ చూపుతున్నాడంటే- అతను నిన్ను మోసం చేసి ఉంటాడు లేదా మోసం చేసేందుకు ప్రయత్నిస్తూ ఉండి ఉంటాడు.

RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY

తెలుగు దిన పత్రిక...

మంగళవారం, 10 ఫిబ్రవరి 2026 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 04 | సంచిక 85


## మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నేతలు గెలిస్తే వాళ్లు

# అభివృద్ధి చేస్తారా?

**హైదరాబాద్ :** భవిష్యత్‌ను ఆలోచించుకొని మున్సిపల్ ఎన్నికల్లో ఓటు వేయా లని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. జూబ్లీహిల్స్ నివాసంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. మున్సిపల్ ఎన్ని కల్లో త్రిముఖ పోరు జరుగుతుందని తెలిపారు. 12 ఏళ్లుగా కేంద్రంలో ఉన్న బీజేపీ తెలంగాణకు ఏమైనా ప్రాజెక్టులు మంజూరు చేశారా? అడిగారు. పాలమూరు-రంగారెడ్డిని జాతీయ ప్రాజెక్టుగా చేస్తామని మోదీనే స్వయంగా హామీ ఇచ్చా రని గుర్తు చేశారు. హామీలు అమలు గురించి చెప్పట్లేదని, మోదీ ని చూసి ఓటేయాలని బీజేపీ నేతలు అడుగుతున్నారని అన్నారు. బండి సంజయ్ మాటమార్చారు : మున్సిపల్ ఎన్నికల్లో ప్రచారానికి వచ్చిన మహారాష్ట్ర సీఎం ఫడణవీస్ మనల్ని అవమానించారని, మనల్ని అవమానించి తర్వాత ఓటు వేయాలని ఫడణవీస్ కోరారని, వరదల్లో నీటమునిగిన వస్తువులన్నీ తిరిగిస్తామని జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బండి సంజయ్ హామీ ఇచ్చారని, కేంద్రం నుంచి నిధులు తెచ్చి వస్తువులన్నీ తిరిగిస్తామని బండి సంజయ్ ప్రకటించారని వెల్లడించారు. బండి సంజయ్ హామీలను నమ్మి జీహెచ్ఎంసీలో 50 మంది బీజేపీ కార్పొరేటర్లను గెలిపించారని, ఎన్నికలయ్యాక అడిగితే వస్తువులకు బీమా ఉంటుందని బండి సంజయ్ మాటమార్చారని విమర్శించారు. బీమా డబ్బులు వచ్చేదానికి బండి సంజయ్ రికమెండేషన్ ఎందుకో? ప్రశ్నించారు. బండి సంజయ్ మాటలు సత్రం భోజనానికి పెద్దారెడ్డి రికమెండేషన్ అన్నట్లుందని ఎద్దేవా చేశారు."2014-19 వరకు రాజ్యసభలో




బీజేపీకి మెజార్టీ లేదు. 2014-19 వరకు రాజ్యసభలో ప్రతి బిల్లుకు మద్దతు ఇచ్చారు. ప్రజలకు వ్యతిరేకంగా కేంద్రం తెచ్చిన చట్టాలను బీఆర్ఎస్ ప్రశంసించింది. నరేంద్ర మోదీ ప్రేమలో అమరత్వం పొందుతానని గతంలో కేసీఆర్ చెప్పారు. కాళేశ్వరంలో రూ.లక్ష కోట్లు అవినీతి జరిగిందని బీజేపీ నేతలు చెప్పారు. మీకు చేతగాకపోతే మాకు అప్పగించండి 48 గంటల్లో అరెస్టు చేస్తామని కిషన్‌రెడ్డి అన్నారు. కాళేశ్వరం అవినీతి కేసును సీబీఐకి అప్పగించి ఆర్నెళ్లు అవుతుంది. కాళేశ్వరం అవినీతి కేసులో ఇప్పటివరకు ఒక్కరినీ విచారణకు పిలవలేదు." - రేవంత్ రెడ్డి, సీఎంప్రాజెక్టును మోదీ ఒత్తిడి చేసి ఏపీకి తరలించారు : ఎన్నికలొచ్చాక మళ్లీ కేంద్రం నిధులు తెస్తామని కిషన్‌రెడ్డి చెబుతున్నారని, తెలంగాణకు లక్షల కోట్లు ఇచ్చామని బీజేపీ నేతలు చెబుతున్నారని, బీజేపీ నేతల ప్రకటనపై సీఎస్‌ను అడిగానని, మనం రూపాయి చెల్లిస్తే కేంద్రం 42 పైసలు ఇస్తుందని చెప్పారని సీఎం తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలకు బీజేపీ తీవ్ర అన్యాయం చేస్తుందని, బిహార్ ఒక్క రూపాయి పన్ను చెల్లిస్తే రూ.6.16పైసలు కేంద్రం తిరిగి చెల్లిస్తుందని విమర్శించారు. తెలంగాణకు అన్యాయం జరుగుతున్నప్పుడు ఏరోజైనా కిషన్‌రెడ్డి, బండి సంజయ్ మాట్లాడారా? నిలదీశారు.మనకు అదనంగా ఇవ్వాల్సిన అవసరం లేదని, మనం చెల్లించిన నిధులు తిరిగిస్తే చాలని అన్నారు. కేంద్రానికి వచ్చే పన్నుల్లో దక్షిణాది రాష్ట్రాలే 40 శాతానికి పైగా చెల్లిస్తున్నాయని, మన రాష్ట్రానికి వచ్చిన ఐటీఐఆర్ ప్రాజెక్టును రద్దు చేశారని, హైదరాబాద్‌కు వచ్చిన సెమీకండక్టర్ ప్రాజెక్టును మోదీ ఒత్తిడి చేసి ఏపీకి తరలించారని, కేంద్రం తన విచక్షణను ఉపయోగించి చేయాల్సిన పనులను తెలంగాణకు ఇవ్వలేదని ఆరోపించారు. కుంభమేళాకు వేల కోట్లు నిధులు ఇస్తారని, తెలంగాణలో జరిగే సమ్మక్క-సారక్క జాతరకు, గోదావరి పుష్కరాలకు నిధులు ఇవ్వరని, తెలంగాణకు కేంద్రం ల ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చిందని కిషన్‌రెడ్డి చెప్పగలరా? ప్రశ్నించారు.

## ఏ అవసరం ఉన్నా

# అండగా నిలుస్తా

**ఖమ్మం, ఫిబ్రవరి 9:** ఖమ్మం జిల్లాలోని మధిర మున్సిపాలిటీలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క భారీ రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మధిర పట్టణ అభివృద్ధిపై కీలక వ్యాఖ్యలు చేశారు. గత 10 సంవత్స రాలుగా మధిర మున్సిపాలిటీలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదన్నారు. ప్రజల ఆశీస్సులు, సహకారంతో మధిర మున్సిపాలిటీలోని అన్ని వార్డులను కైవసం చేసుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.మధిర పట్టణ రూపురేఖలను పూర్తిగా మార్చే బాధ్యత తనదేనని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. మధిరలో అండర్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని, హైదరాబాద్ తరహాలో మోడరన్ మహాప్రస్థానం శ్మశాన వాటిక నిర్మాణానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. మధిరకు కావాల్సింది రాజకీయాలు కాదని, కేవలం అభివృద్ధి మాత్రమేనని భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు. అభ్యర్థుల గెలుపు రాజకీయాల కోసం కాదని.. అభివృద్ధి కోసమే అని చెప్పారు. అన్ని వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్-టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.డబ్బు ప్రధానం కాదని.. అభివృద్ధే ప్రధానమని, వ్యక్తులకన్నా వ్యవస్థలే ముఖ్యమని డిప్యూటీ సీఎం వివరించారు. మధిర మున్సిపాలిటీని రాష్ట్రానికి మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు. ఏ అవసరం ఉన్నా ప్రజలందరికీ అండగా నిలుస్తానని చెప్పారు. విజ్ఞులైన ప్రతి ఒక్కరూ మధిర అభివృద్ధిపై తమ ఆలోచనలు పంచుకోవాలని కోరారు. మహిళలను వడ్డీలేని రుణాలతో స్వయం ఉపాధి వ్యాపారస్తులుగా తీర్చిదిద్దుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.



# ఓటుకు నోటు కేసు

## సాక్ష్యాలను కాల్చేశారు

**జయశంకర్ భూపాలపల్లి, ఫిబ్రవరి 9:** సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. నాంపల్లి ఫోరెన్సిక్ ల్యాబ్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో ఓటుకు నోటు కేసు సాక్ష్యాలను కాల్చేశారని ఆరోపించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కేటీఆర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. అనుచిత వ్యాఖ్యలు చేసే సీఎం రేవంత్‌రెడ్డికి పోలింగ్ కేంద్రంలోనే బుద్ధి చెప్పాలని అన్నారు. 420 హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేశారని ధ్వజమెత్తారు. భూపాలపల్లి సింగరేణిని ఆగం చేసేందుకు చూస్తున్నారని ఆరోపణలు చేశారు. తులం బంగారం, రూ.4వేల పెన్షన్ వచ్చినోళ్లు కాంగ్రెస్‌కు ఓటేయాలని అన్నారు. కేసీఆర్ పథకాలు తీసుకుంటున్న వాళ్లు బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఇవ్వాళ, రేపు మద్యం, డబ్బులు పంచి ఓట్లు వేయించుకోవాలని చూస్తారని ఎద్దేవా చేశారు. మరోసారి మోసపోయి భస్మాసుర చేయి లాంటి కాంగ్రెస్‌కు ఓటు వేయొద్దని సూచించారు. బీజేపీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధిని పట్టించుకోలేదని ఆగ్రహించారు. 12ఏళ్లలో తెలంగాణకు బీజేపీ నయాపైసా పనిచేయలేదని ఫైర్ అయ్యారు.కేటీఆర్ పర్యటనలో ఉద్రిక్తత..జయశంకర్ భూపాలపల్లిలో మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి కేటీఆర్ వచ్చారు. ఆయన పర్యటనలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. కేటీఆర్ కార్నర్ మీటింగ్ సందర్భంగా సామాజిక కార్యకర్త,



దివంగత రాజలింగమూర్తి ఫ్లెక్సీ తొలగించారు. కేటీఆర్ కార్నర్ మీటింగ్ నేపథ్యంలో రాజలింగమూర్తి ఫ్లెక్సీ తొలగింపుపై బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. త?మ తండ్రి ఫ్లెక్సీని కావాలనే బీఆర్ఎస్ నేతలు తొలగించారంటూ రాజలింగమూర్తి కుమార్తె ఆరోపించారు. ఈ క్రమంలో రాజలింగమూర్తి కుమార్తె రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. మా నాన్నను బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, గండ్ర వెంకటరమణారెడ్డి, హరిబాబు కలిసి హత్య చేశారని ఆమె ఆరోపించారు.

### సైబర్ నేరగాళ్ల వేధింపులు తాళలేక

## వ్యక్తి ఆత్మహత్య

**ములుగు, ఫిబ్రవరి 9, :**

సైబర్ నేరగాళ్ల వేధింపులు ఒక నిండు ప్రాణాన్ని బలిగొన్నాయి. మూడు రోజులుగా సాగుతున్న మానసిక వేధింపులను తట్టుకోలేక ములుగు జిల్లా వెంకటాపురం మండలం తిప్పాపురం గ్రామానికి చెందిన కోరం రామారావు అనే వ్యక్తి బలవన్మరణానికి పాల్పడ్డారు.మృతుడు రామారావు రాసిన సూసైడ్ నోట్ ప్రకారం, సైబర్ నేరగాళ్లు ఆయన ఫోన్‌ను హ్యాక్ చేశారు. గత మూడు రోజులుగా నిరంతరం ఫోన్ చేస్తూ, మానసిక ఒత్తిడికి గురిచేస్తూ వేధింపులకు పాల్పడ్డారు. ఈ వేధింపులు భరించలేక రామారావు గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశారు. కుటుంబ సభ్యులు వెంటనే ఆయన్ను ఆస్పత్రికి తరలించి చికిత్స అందించినప్పటికీ.. పరిస్థితి విషమించడంతో రామారావు మృతి చెందారు. చనిపోయే ముందు రామారావు రాసిన నోటు ఇప్పుడు కలకలం రేపుతోంది. తన వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలించి, ఫోన్ హ్యాక్ చేసి వేధిస్తున్నట్లు పేర్కొన్నారు. తన ప్రాణం పోవడానికి కారణమైన సైబర్ నేరగాళ్లపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆవేదనతో నోటులో కోరారు. రామారావు మృతితో తిప్పాపురం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## మున్సిపల్ ఎన్నికల ప్రచార

# పర్వం ముగిసింది

### - తాయిలాల పంపిణీ జోరందుకుంది!



**హైదరాబాద్ :** పురపోరులో ఎన్నికల ప్రచార పర్వం ముగిసింది. నగదు, మద్యం, తాయిలాల పంపిణీ జోరందుకుంది. మరోవైపు పోలీసులు, ఎన్నికల బృందాలు మరింత అప్రమత్తమయ్యాయి. పోలింగ్‌కు రాష్ట్ర ఎన్నికల సంఘం తుది సన్నాహాలు చేస్తోంది. పోలింగ్ సిబ్బంది, పోలీసు అధికారులతో ఎస్ఈసీ రాణికుముదిని వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఓట్ల లెక్కింపు ముగిసే వరకు పకడ్బందీగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. ఇప్పటికే 14మంది పోటీ లేకుండా ఎన్నిక కాగా 12,930 మంది భవితవ్యం తేలనుంది. రాష్ట్రవ్యాప్తంగా 2982 వార్డుల్లో ఓట్లు వేసేందుకు 8, 203 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు.జోరందుకున్న తాయిలాల పంపిణీ : పురపాలక సంఘాలు, నగర పాలక సంస్థల్లో సాయంత్రం ప్రచారం ముగియడంతో తాయిలాల పంపిణీ జోరందుకుంది. దీంతో పోలీసులు, ఎన్నికల యంత్రాంగం అప్రమత్తమైంది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని పోలింగ్ సిబ్బంది, పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పోలింగ్‌తో పాటు ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. గత నెల 27న ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత ఇప్పటికే పోలీసులు 2 కోట్ల రూపాయలకు పైగా సొత్తు జప్తు చేశారు. నగలు, నగదు, మద్యం, మత్తుపదార్థాలు, ట్యాబ్‌లు, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు..

## సెషెల్స్‌కు భారత్ భారీ ఆర్థిక చేయూత

- రూ.1500 కోట్ల స్పెషల్ ప్యాకేజీ ప్రకటించిన మోదీ
- సామాజిక గృహ నిర్మాణం, ఆరోగ్యం, రక్షణ, సముద్ర భద్రతకు నిధులు
- కొలంబో సెక్యూరిటీ కాన్‌క్లేవ్‌లో పూర్తి సభ్యత్వం పొందిన సెషెల్స్
- బ్లూ ఎకానమీ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, పునరుత్పాదక శక్తిలో సహకారం విస్తరణ



**న్యూ ఢిల్లీ :** హిందూ మహాసముద్ర ప్రాంతంలో వ్యూహాత్మకంగా కీలకమైన సెషెల్స్‌కు భారత్ భారీ ఆర్థిక సహాయాన్ని ప్రకటించింది. ప్రధాని నరేంద్ర మోదీ, సెషెల్స్ అధ్యక్షుడు పాట్రిక్ హెర్మినీ మధ్య ఢిల్లీలో జరిగిన ద్వైపాక్షిక చర్చల అనంతరం 175 మిలియన్ అమెరికన్ డాలర్ల ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని ప్రకటించారు. ఆ నిధులతో సెషెల్స్‌లో అభివృద్ధి, భద్రత, మౌలిక సదుపాయాల రంగాల్లో కీలక ప్రాజెక్టులు చేపట్టనున్నారు.ఆరు రోజుల భారత పర్యటనలో భాగంగా హెర్మినీ మోదీతో సోమవారం మధ్యాహ్నం విస్తృతంగా చర్చలు జరిపారు. ఈ సందర్భంగా వాణిజ్యం, ఆర్థికాభివృద్ధి, సముద్ర భద్రత, సస్టైనబిలిటీ, వాతావరణ మార్పులకు అనుగుణ చర్యలు వంటి అంశాల్లో సహకారాన్ని పెంచుకోవాలని ఇరు దేశాలు నిర్ణయించాయి. సెషెల్స్ భారత్‌కు కీలక సముద్ర పొరుగుదేశమని ప్రధాని పేర్కొన్నారు.భారత్- సెషెల్స్ బంధం భౌగోళిక సంబంధమే కాదు, చరిత్ర, విశ్వాసం, భవిష్యత్ దృష్టితో కూడిన భాగస్వామ్యం. సెషెల్స్ అవసరాల ప్రకారం అభివృద్ధి సహకారం అందిస్తున్నాం" అని మోదీ తెలిపారు. ప్రకటించిన 175 మిలియన్ డాలర్ల ప్యాకేజీ ద్వారా సామాజిక గృహ నిర్మాణం, ఈ-మొబిలిటీ, వృత్తి శిక్షణ, ఆరోగ్య సేవలు, రక్షణ, సముద్ర భద్రత రంగాల్లో ప్రాజెక్టులు అమలు చేయనున్నట్లు చెప్పారు.

# హార్వర్డ్‌కు పోయినా


## రేవంత్‌రెడ్డి భాష మారదు

**సిద్దిపేట, ఫిబ్రవరి 9, :** సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌రెడ్డి జాబ్ క్యాలెం డర్ ఇవ్వట్లేదు కానీ.. స్కాం క్యాలెండర్ మాత్రం ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ సర్కార్‌లో నెలకో కుంభకోణం వెలుగు చూస్తోందని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి అమెరికాలోని హార్వర్డ్ యూనివర్సిటీకి పోయినా, అంతరిక్షానికి పోయినా ఆయన భాష మారదని సెటైర్లు గుప్పించారు. దుబ్బాకలో హరీశ్‌రావు, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు ప్రసంగించారు.రేవంత్‌రెడ్డి పాలనలో అభివృద్ధి శూన్యం.రేవంత్‌రెడ్డి రెండున్నరేళ్ల పాలనలో అభివృద్ధి శూన్యమని హరీశ్‌రావు విమర్శలు చేశారు. 420 హామీలు ఇచ్చి రెండున్నరేళు అయిందని.. ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేశారా అని ప్రశ్నించారు. ఒక్క బసు ఫ్రీ ఇచ్చారని... కానీ మగవాళ్లకు డబుల్ రేట్ చేశారని ధ్వజమెత్తారు. తాను పొడుగు ఉన్నానని, ఇంగ్లీష్ వస్తదని మాజీమంత్రి కేటీఆర్‌ను ఇంగ్లీష్ రాని రేవంత్‌రెడ్డి తిడుతున్నారని దెప్పిపొడిచారు. కాంగ్రెస్ సర్కార్‌లో రెండుసార్లు రైతుబంధు ఇచ్చి.. మరో రెండుసార్లు రైతుబంధు ఎగ్గొట్టారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ హయాంలో ఇచ్చిన హామీలను రేవంత్‌రెడ్డి బంద్ చేసిండు తప్ప.. కొత్తవి ఏమన్నా అమలు చేశారా అని ప్రశ్నించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం తీసుకురావడమే కేసీఆర్ చేసిన తప్పు అని ప్రశ్నించారు. దేవుడిని మోసం చేసిన రేవంత్‌రెడ్డి ప్రజలను కూడా మోసం చేస్తారని ఎద్దేవా చేశారు.నీళ్లివ్వకపోతే కొట్లాడుతాం..రేవంత్‌రెడ్డి ఉమ్మడి మెదక్ జిల్లాకు మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి ఎందుకు రావడం లేదంటే.. ఇక్కడ తాను ఉన్నానని, కాంగ్రెస్‌కి ఒక్క సీటు కూడా రాదని ఇక్కడకు రావట్లేదని హరీశ్‌రావు విమర్శలు చేశారు.



## ఏపీలో అసెంబ్లీ నియోజకవర్గాలకు ర్యాంకులు

# మొదటి స్థానం



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో నూతన సంస్కరణలు తీసుకు వస్తున్నారు. ప్రభుత్వ పాలనలో సాంకేతికత వినియోగానికి పెద్దపీట వేస్తున్న చంద్రబాబు.. అదే టెక్నాలజీ సాయంతో క్షేత్రస్థాయిలో ఏం జరుగుతోందనే దానిపై ఎప్పటికప్పుడు వివరాలు తెప్పించు కుంటున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుతో పాటుగా సంక్షేమ పథకాల లబ్ధి ప్రజలకు ఏ మేరకు చేరుతోంది.. ప్రజలలో సంతృప్త స్థాయి ఎంతమేరకు ఉందనే దానిపై చంద్ర బాబు ఎప్పటికప్పుడు వివరాలు తెప్పించుకుంటూ ఉంటారు.అలాగే ఎమ్మెల్యేల పనితీరుపైనా.. నియో జకవర్గంలో ప్రజలకు, కార్యకర్తలకు ఎంత మేరకు అందుబాటులో ఉంటున్నారనే దానిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉంటుంది. పర్యవేక్షణ మాత్రమే కాదు.. వెనుకబడిన ఎమ్మెల్యేలకు సూచ నలు, మందలింపులు కూడా ఉంటాయి. ఇటీవలే ఎమ్మెల్యేలతో ముఖాముఖి సమావేశాలు కూడా నిర్వహించారు చంద్రబాబు.. ఎమ్మెల్యేలుగా గెలుపొందిన వారిలో ఎక్కువమంది తొలిసారిగా శాసన సభ్యులైన వారే ఉన్న కారణంగా.. వారికి ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు అందిస్తూ వస్తున్నారు.తాజాగా ఏపీ ప్రభుత్వం నియోజకవర్గాలకు ర్యాంకులు కేటాయించింది. రాష్ట్రంలో 175 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా.. వివిధ అంశాలను ప్రాతిపదికన తీసుకుని నియోజకవర్గాలకు ర్యాం కులు కేటాయించారు. ప్రతి నియోజకవర్గానికి మార్కులతో పాటుగా..ఏ,బీ,సీ, డీ గ్రేడలుగా అసెంబ్లీ నియోజకవర్గాలను విభజించారు. శాసనసభ్యుల పనితీరు, ప్రభుత్వ పథకాల అమలు, ఫైళ్ల పోలిస్తే ప్రస్తుత పరిస్థితులు దికగా తీసుకుని నియోజకవర్గాలలో క్షేత్రస్థాయిలో సర్వేలు నిర్వహించారు. ఈ సర్వేల వివరాలను తాజాగా వెల్లడించారు.

## మెదక్ మున్సిపాలిటీ గాంధీనగర్ వార్డ్ నెంబర్ 18 పోలింగ్ స్టేషన్ లో ఓటు హక్కు వినియోగించుకోనున్న కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ ఫిబ్రవరి 9 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**

మెదక్ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు ఐడిఓసి కార్యాలయంలోని సోమవారం బూతు స్థాయి అధికారులు పోలింగ్ సమాచార స్లిప్ అందచేశారు. మెదక్ మున్సిపాలిటీ వార్డ్ నెంబర్ 18 గాంధీ నగర్ లోని పోలింగ్ స్టేషన్ లో కలెక్టర్ కు ఓటు హక్కు ఉందని బూత్ స్థాయి అధికారులు కలెక్టర్కు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ .. జిల్లాలో ఓటర్లుకు పోలింగ్ స్లిప్పులు పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. షెడ్యూల్ ప్రకారం ఓటర్ స్లిప్స్ పంపిణీ పూర్తయిన తర్వాత రిపోర్టు సమర్పించాలని సూచించారు. ఎవరైనా తమ ఓటర్ సమాచారం తెలుసుకోవాలి అంటే స్టేట్ ఎలక్షన్ కమిషన్ గారు లింక్ ఇవ్వడం జరిగిందనీ కావున ఓటర్ లు ఈ క్రింది లింకు ను వినియోగించుకోగలరని కోరనైనది. మొదటగా మీ జిల్లాను, మున్సిపాల్టీ నీ, వార్డు నెంబరు నీ మరియు వోటర్ ఐడి కార్డ్ ఎపిసోడ్ నెంబర్ ను అందించగానే మీకు మీ పోలింగ్ స్టేషన్ వివరాలను తెలుగులో సమాచారం కావలెను అంటే తెలుగులో ఇంగ్లీష్ లో కావాలనే అంటే ఇంగ్లీష్ లో సమాచారం తెలుసుకోవచ్చు.

## రిపోర్టర్స్ పైన వివక్షత చూపుతున్న చేగుంట మండల ఎంపీడీఓ చిన్న రెడ్డి



**చేగుంట ఫిబ్రవరి 9 మెదక్ టుడే న్యూస్**

చేగుంట మండల ఎంపీడీఓ చిన్న రెడ్డి,చిన్న మీడియా రిపోట్టర్ లకు ఎలాంటి మిట్టింగ్ లకు సమాచారం ఇవ్వ కుండా,సీనియార్ రిపోర్టర్స్ కు మాత్రమే సమాచారం ఇవ్వడం, వారి పైన ఎందుకో అంత మమకారం అనేది వారు చెప్పాలి. ఈ రోజు జరిగిన మండల సర్పంచ్ లతో మీటింగ్ ఉన్న విషయం కేవలం సీనియిర్ లకే సమాచారం ఇచ్చి వేరే మీడియ వ్యక్తులకు ఎలాంటి సమాచారం లేకుండా వారి మీటింగ్ ముగించుకున్న వైనం చేగుంట ఎంపీడీఓ చూపించారు. ఉన్నత స్థాయిలో ఉన్న వక్తులకే విలేకరులు కనిపించకుంటే ఇక సమస్యలకు ఎలా కనిపిస్తాము అని చేగుంట విలేకరులు ఆగ్రహం వ్యక్తం చేసారు మీరు చేసే తప్పులను కప్పి పెట్టె వారే మీకు ముఖ్యం కావచ్చు కానీ మాకు అందరు సమానులే అని వెల్లడించారు ఇక నైనా మీ వైఖరిని మారుకోవాలని వ్యక్తం చేసారు.

## గణితంలో ఆర్.సుహాసినికి పీహెచ్.డీ.



**పటాన్ చెరు ఫిబ్రవరి: 09(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

గణితంలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీహెచ్.డీ)ని విజయవంతంగా పూర్తిచేసిన డాక్టర్ ఆర్. సుహాసినిని హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అభినందించింది. 'నానోపార్టికల్స్ తో కూడిన సాగే షీటుపై మాగ్నెటోహైడ్రోడైనమిక్ (ఎంహెచ్ డీ) మైక్రోపోలార్ ద్రవ ప్రవాహంపై ఒక సంఖ్యా అధ్యయనం' అనే శీర్షికతో ఆమె పరిశోధన చేసినట్టు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ఇది న్యూటోనియన్ కాని ద్రవ గతిశాస్త్రం, వేడి, ద్రవ్యరాశి బదిలీ దృగ్విషయాల అధ్యయనానికి గణనీయమైన తోడ్పాటును అందిస్తుందన్నారు. ఈ పరిశోధన గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్, పరిశోధన పర్యవేక్షకుడు డాక్టర్ ఆర్. శ్రీనివాస రాజు మార్గదర్శనంలో నిర్వహించినట్టు తెలియజేశారు. ఈ అధ్యయనం మాగ్నెటో-మైక్రోపోలార్ నానోఫ్లూయిడ్ ప్రవాహంపై వివిధ భౌతిక పారామితుల ప్రభావాలను విశ్లేషించడానికి అధునాతన సంఖ్యా పద్ధతులను ఉపయోగించిందని, ధృవీకరించిన ఫలితాలు ఇప్పటికే అందుబాటులో ఉన్న సాహిత్యంతో దగ్గరగా ఉన్నాయన్నారు. డాక్టర్ సుహాసిని విజయవంతంగా డాక్టరేట్ డిగ్రీకి అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, ఇతర అధ్యాపకులు ఆమెను హృదయపూర్వకంగా అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కర్ల రాజేశ్ కేసును నీరుగార్చే ప్రయత్నం జరుగుతోంది : మందకృష్ణ మాదిగ

**ఖైరతాబాద్, ఫిబ్రవరి 9 :** లాకప్ డెత్ మృతుడు కర్ల రాజేశ్ కేసును పోలీసు ఉన్నతాధికారులు, పాలకులు నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ఆరోపించారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 90 రోజులుగా ఈ కేసులో పురోగతి రావడం లేదని, బాధిత కుటుంబానికి న్యాయం జరుగడం లేదన్నారు. నాడు అక్రమ నిర్బంధం, చిత్రహింసలపై నోరు మెదపని అధికారులు ఆయన మరణానికి తాము కారణం కాదని, గుండెపోటుతో చనిపోయాడని పోస్టు మార్టం రిపోర్టుగ తయారు చేయించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ రిపోర్టు ఇంకా పెండింగ్‌లో ఉండగా, గుండెపోటుతో చనిపోయారని ఎలా చెబుతారని ప్రశ్నించారు. ఇప్పటి వరకు మానవ హక్కుల కమిషన్, హైకోర్టుకు నుంచి వివరణ ఇవ్వలేదన్నారు. రాజేశ్ మృతదేహానికి పోస్టుమార్టం చేసిన డాక్టర్, దానిని చిత్రీకరించిన వీడియోగ్రాఫర్‌పై అనుమానం ఉందన్నారు. జాతీయ ఎస్సీ కమిషన్‌ను కలిసి వివరించిన తర్వాత డిసెంబర్ 18న రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ, డీజీపికి నోటీసులు పంపించారన్నారు. కర్ల రాజేశ్‌ను అరెస్టు చేయకముందు ఆయన సంపూర్ణ ఆరోగ్యవంతుడని నివేదికలు వచ్చాయని, అలాంటి వ్యక్తి గుండెపోటుతో చనిపోయాడని నమ్మించి కేసును నీరు గార్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. బీబీనగర్ ఏయిమ్స్ వైద్యులు, నిపుణులైన ఫోరెన్సిక్ నిపుణుల సమక్షంలో రిపోస్టుమార్టం చేయించాలని డిమాండ్ చేశారు. మంత్రి ఉత్తమ్ రీపోస్టుమార్టాన్ని అడ్డుకుంటున్నారుజాతీయ ఎస్సీ కమిషన్ పది రోజుల్లో నివేదిక పంపించమని అడిగితే, సంఘటన జరిగి 80 రోజులు, నోటీసులు పంపి 50 రోజులు గడిచిపోయినా ఇంత వరకు డీజీపీ, చీఫ్ సెక్రటరీ ఎందుకు స్పందించడం లేదని, రిపోస్టుమార్గానికి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఒక జాతీయ ఎస్సీ కమిషన్ సూచనలను పోలీసు శాఖ పట్టించుకోవడం లేదన్నారు. రీపోస్టుమార్టంకు ప్రత్యక్షంగా అడ్డుపడుతున్నది సూర్యపేట జిల్లా ఎస్పీ నర్సింహా అయితే, ఆయనపై ఒత్తిడి తీసుకువస్తున్నది మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలని ఆరోపించారు. ఒక అగ్రవర్ణ మహిళ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకుంటే సీసీ ఫుటేజీలు వస్తున్నాయని, పోలీసులు ప్రతి కేసును సీసీ ఫుటేజీ ఆదారంగానే దర్యాప్తు చేస్తున్నారని, కాని ఒక దళిత వర్గానికి చెందిన రాజేశ్ మృతిపై మాత్రం సీసీ ఫుటేజీలు దొరకడం లేదా అని ప్రశ్నించారు. ప్రస్తుత ఎస్పీ సాక్షాలను మాయం చేసే ప్రయత్నం చేస్తున్నారని, సీసీ ఫుటేజీలను దాచి పెట్టే చర్యలు చేస్తున్నారని ఆరోపించారు.

# మల్లికార్జున స్వామి జాతర ఏర్పాట్లపై అధికారుల ముమ్మర తనిఖీ

**- 4 నుండి 5 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం**

**- అప్రమత్తంగా ఉండాలని ట్రాఫిక్ డీసీపీ ఆదేశం**





**అమీన్‌పూర్ ఫిబ్రవరి : 09(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం అమీన్‌పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని బీరంగూడ డివిజన్ పరిధిలో శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామి మహాశివరాత్రి జాతర మహోత్సవాలను పురస్కరించుకొని భక్తుల కోసం చేపడుతున్న ఏర్పాట్లను ఉన్నతాధికారుల బృందం సోమవారం నాడు క్షుణ్ణంగా పరిశీలించింది. అధికారులకు ఘన స్వాగతం:ఆలయానికి విచ్చేసిన ట్రాఫిక్ డీసీపీ, డీఎస్పీ, అమీన్‌పూర్ ఎంఆర్వో వెంకటేష్, జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, మరియు ట్రాఫిక్ సీఐ లాలు నాయక్ కి ఆలయ ఈవో శశిధర్, ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్ మరియు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ట్రాఫిక్ అధికారుల సూచనలు:దర్శనం అనంతరం జాతర ఏర్పాట్లను పరిశీలించిన ట్రాఫిక్ డీసీపీ మరియు డీఎస్పీ మాట్లాడుతూ.. "మహాశివరాత్రి జాతరకు సుమారు 4 నుంచి 5 లక్షల మంది భక్తులు విచ్చేసే అవకాశం ఉంది. ఇంత పెద్ద సంఖ్యలో వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి. ముఖ్యంగా వాహనాల రాకపోకలకు ఆటంకం కలగకుండా పటిష్టమైన పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని, ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో ఎక్కడా లోపాలు ఉండకూడదని" అన్ని శాఖల వారిని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ: ఈ కార్యక్రమంలో జిల్లా సహాయక కమిషనర్ చంద్రశేఖర్ జాతర పనుల పురోగతిని సమీక్షించారు. ఎంఆర్వో వెంకటేష్ మరియు డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ పారిశుధ్య పనులు, మంచినీటి సదుపాయం మరియు క్యూ లైన్ల నిర్వహణను స్వయంగా పర్యవేక్షించారు. జాతర విజయవంతం కావడానికి భక్తులు, అధికారులు అందరూ సహకరించాలని ఆలయ ఈవో మరియు చైర్మన్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మరియు వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గడ్డపోతారంలో గులాబీ జెండా రెపరెప మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో విరుచుకుపడ్డ కాట సునీత రాజేష్ గౌడ్

**- 12, 13 వార్డుల్లో ప్రభంజనం.. ప్రచార హోరుతో దద్దరిల్లిన వీధులు**





**పటాన్‌చెరు ఫిబ్రవరి :09(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం గడ్డపోతారం మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి నేటితో తెరపడనుండటంతో, గడ్డపోతారం మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ తన విశ్వరూపాన్ని ప్రదర్శించింది. 12వ మరియు 13వ వార్డుల అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు కాట సునీత రాజేష్ గౌడ్ నేడు సుడిగాలి పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా గులాబీ దళం చేపట్టిన ప్రచార హోరుతో గడ్డపోతారం వీధులన్నీ గులాబీ మయమయ్యాయి. చివరి రోజు ప్రచారంలో భాగంగా ఇంటింటికీ తిరుగుతూ భవిష్యత్తు ప్రణాళికలను వివరించిన మహిళలు హారతులు పట్టి నీరాజనాలు పలికారు. ప్రజల నుంచి వస్తున్న స్పందన చూస్తుంటే ఇక్కడ ప్రత్యర్థులకు డిపాజిట్లు కూడా దక్కవని, బీఆర్ఎస్ అభ్యర్థుల విజయం ఖాయమని ఆమె ధీమా సునీత రాజేష్ గౌడ్ ప్రత్యర్థులపై విమర్శనాస్త్రాలు సంధించారు. "మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే కేవలం కారు గుర్తుకే ఓటు వేయాలి. గడ్డపోతారం రూపురేఖలు మార్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే. అభివృద్ధి చేసేవారెవరో, అబద్ధాలు చెప్పేవారెవరో ప్రజలకు బాగా తెలుసు" అని ఆమె ఘాటుగా వ్యాఖ్యానించారు. 12వ మరియు 13వ వార్డుల్లో ప్రజలు సునీత రాజేష్ గౌడ్ కి బ్రహ్మరథం పట్టారు. వ్యక్తం చేశారు."చివరి గంట వరకు పోరాడుతాం.. గడ్డపోతారం గడ్డపై గులాబీ జెండాను ఎగురవేస్తాం" అని కార్యకర్తల్లో ఉత్సాహం నింపుతూ ప్రచారాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో వార్డు అభ్యర్థులు, పార్టీ ముఖ్య నాయకులు మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

**- పోలింగ్ రోజున కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు**





**మెదక్ ఫిబ్రవరి 9 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**

మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ మెదక్ మున్సిపాలిటీ పరిధిలో జరుగనున్న ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్లను అదనపు ఎస్పీ మహేందర్ పరిశీలించారు. ఎన్నికలను శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు తీసుకుంటున్న భద్రతా చర్యలను ఆయన సమీక్షించారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మెదక్ పట్టణంలోని వేస్లీ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రాలను ఆయన సందర్శించారు. అక్కడ భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల అమరిక, బ్యారికేడింగ్ విధానం వంటి అంశాలను పరిశీలించారు. ఎన్నికల సామగ్రి రవాణా సమయంలో ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం మెదక్ మున్సిపాలిటీ పరిధిలోని చర్చ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మాడల్ డే కేర్ సెంటర్ పోలింగ్ కేంద్రాన్ని, అలాగే దయరా, నవాబ్‌పేట్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికా రులకు ఆదేశించారు. అనుమానాస్పద కదలికలపై నిరంతర నిఘా ఉం చాలని సూచించారు. ఓటర్లు ఎలాంటి భయం లేకుండా, స్వేచ్ఛ గా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసు శాఖ పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తేనే విజయ వంతంగా నిర్వహించగలమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో అదనపు ఎస్పీ వెంట మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, మెదక్ టౌన్ ఇన్‌స్పెక్టర్ మహేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు

**మెదక్ ఫిబ్రవరి 9 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**



మెదక్ జిల్లాలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిబంధనలు, ప్రవర్తనా నియమావళి ప్రకారం నేటి సాయంత్రం 5.00 గంటలతో ఎన్నికల ప్రచారం ముగుస్తుందని మెదక్ జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు, తెలిపారు. సాయంత్రం 5గంటలకు అమల్లోకి వచ్చే సైలెన్స్ పీరియడ్ సమయంలో ఎలాంటి బహిరంగ సభలు, ర్యాలీలు, రోడ్ షోలు, ఇంటింటి ప్రచారం, మైక్‌లు, లౌడ్ స్పీకర్లు, ప్రచార వాహనాలు, పోస్టర్లు, బ్యానర్లు, ఫ్లెక్సీలు లేదా ఇతర ప్రచార కార్యక్రమాలు నిర్వహించడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. సైలెన్స్ పీరియడ్ సమయంలో సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపులు, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా కూడా ఎలాంటి ఎన్నికల ప్రచారం నిర్వహించరాదని తెలిపారు. ఈ అంశంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలింగ్ రోజు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా మరియు నిర్భయ వాతావరణంలో ఎన్నికలు జరిగేలా జిల్లా పోలీస్ శాఖ పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టిందని తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బలగాలను మోహరించామని, ఫ్లయింగ్ స్క్వాడ్స్ మరియు క్విక్ రెస్పాన్స్ టీమ్‌లను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లా ప్రజలు ఎన్నికల నిబంధనలను గౌరవించి పోలీస్ శాఖకు సహకరించాలని, అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.

# మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో.. నియమాలు కఠినంగా అమలు

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ ఫిబ్రవరి 9 మెదక్ టుడేన్యూస్ ప్రతినిధి**
మెదక్, తూప్రాన్ , రామాయంపేట, నర్సాపూర్ మున్సిపాలిటీలకు జరుగనున్న ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, న్యాయంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని లిజిల్లా కలెక్టర్ ఁ జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు.
మెదక్, తూప్రాన్ , రామాయంపేట, నర్సాపూర్ మున్సిపాలిటీలకు
ఈ నెల 11 న ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరగనున్న పోలింగ్ కి సంబందించిన
ఏర్పాట్లు పూర్తి అయ్యాయని....
ఈ నేపథ్యంలో 09.02.2026 సాయంత్రం 5.00 గంటల నుండి 11.02.2026 సాయంత్రం 5.00 గంటల వరకు నిశ్శబ్ద కాలం అమల్లో ఉంటుందని తెలిపారు.
ఈ సమయంలో అభ్యర్థులు, రాజకీయ పార్టీలు, వారి అనుచరులు ఎన్నికల ప్రవర్తన నియమాలు2019ను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.
నిశ్శబ్ద కాలం నిబంధనలు
నిశ్శబ్ద కాలంలోబహిరంగ సభలు, ర్యాలీలు, ఊరేగింపులులౌడ్ స్పీకర్లు, మైకులు, వాహనాల ద్వారా ప్రచారం
ఇంటింటి ప్రచారంబ్యానర్లు, ఫ్లెక్సీలు, పోస్టర్లు ప్రదర్శించడంసోషల్ మీడియా ద్వారా ఎన్నికల ప్రచారంఓటర్లకు నగదు, మద్యం, బహుమతులు వంటి ప్రలోభాలుపూర్తిగా నిషేధంఉల్లంఘనలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.
పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో ఆయుధాలు నిషేధమని..ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహణ కోసం పోలింగ్ రోజున ఎవరూ ఆయుధాలతో పోలింగ్ కేంద్రానికి లేదా దాని పరిసర ప్రాంతాలకు రావడానికి అనుమతి లేదని తెలిపారుపోలింగ్ కేంద్రాల సమీపంలో ప్రచార నిషేధం
పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో ప్రచారం పూర్తిగా నిషేధమన్నారు
టీ పి ఆర్ యాక్ట్ -- సెక్షన్ 219) ప్రకారం
మొబైల్ ఫోన్లపై నిషేధం
పోలింగ్ కేంద్ర పరిసరాలైన 100 మీటర్ల పరిధిలో, పోలింగ్ బూత్‌లో...
మొబైల్ ఫోన్లు,
వైర్‌లెస్ సెట్లు,
కార్డ్‌లెస్ ఫోన్లు
వాడటం లేదా తీసుకెళ్లడం నిషేధమన్నారు
పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాలు
మెదక్ వెస్లీ జూనియర్ కళాశాలలో
నర్సాపూర్ బి వి ఆర్ ఐ టి నర్సాపూర్
తూప్రాన్ నోబుల్ ఫార్మా కాలేజ్,
లింగారెడ్డిపల్లి , తూప్రాన్
రామయంపేట ఎంపీడీవో కార్యాలయం నుంచే పోలింగ్ సిబ్బందికి అవసరమైన సామాగ్రి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.
సహకారం కోరిన కలెక్టర్
మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అభ్యర్థులు, రాజకీయ పార్టీలు, ప్రజలు అందరూ ఎన్నికల చట్టాలు, ప్రవర్తన నియమాలను కచ్చితంగా పాటించి సహకరించాలని
లిజిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ కోరారు

# పేకాట స్థావరం పై దాడి

**- 13వేలు జప్తు కేసు నమోదు**



**పాపన్నపేట,ఫిబ్రవరి,9,మెదక్ టుడే న్యూస్:** అటవీ ప్రాంతంలో పేకాట స్థావరం పై పాపన్న పేట ఎస్ఐ, స్పెషల్ పోలీసులు దాడి చేసి13, వేల నాలుగు వందలు జప్తు చేసి పేకాట రాయుళ్ళ పై కేసు నమోదు చేసి నట్లు పాపన్న పేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని అన్నారం అటవీ ప్రాంతంలోశంకరంపేట మండలం లోని చందం పేట గ్రామానికి చెందిన ఇరువురు తోపాటు అన్నారం గ్రామానికి చెందిన మరొకరు కలసి పేకాట ఆడుతున్నారన్న విశ్వాసనియ సమాచారం మేరకు ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ స్పెషల్ పోలీసులు దాడి చేసి 13వేల నాలుగు వందల రూపాయల తోపాటు ముగ్గురిని అదుపులోకి తీసుకొని పాపన్న పేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# రేవంత్ రెడ్డి జైలుకు పోవడం కాయం మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు







**మెదక్ ఫిబ్రవరి 9 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
అందుకే ఫోరెన్సిక్ ల్యాబ్ ను దగ్ధం చేసిందు
జైలుకు పోకుండా ఉండేందుకు సాక్ష్యాలు మాయం చేసిందు
ప్రమాదవశాత్తు జరిగింది కాదు.. రేవంతు డైరెక్షన్ లో జరిగిన ప్రమాదం అదిలిమెదక్ పట్టణంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి రాందాస్ వరకు బారు ర్యాలీ తీశారు అనంతరం మెదక్ రాధ చౌరస్తాలో ఏర్పాటుచేసిన బి.ఆర్.ఎస్ కార్నర్ సభలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి హరీశ్
ఫోరెన్సిక్ ల్యాబ్ జరిగిన అగ్ని ప్రమాదం వెనుక రేవంత్ రెడ్డి హస్తం ఉంది.ఓటుకు నోటు కేసులో దొరికిపోయిన దొంగ
జైలుకు పోయే సమయం దగ్గరకు వచ్చింది అందుకే సాక్ష్యాలు మాయం చేసేందుకు హైద్రాబాద్ లో ఫోరెన్సిక్ ల్యాబ్ ను దగ్ధం చేసిందుపోలీసుల సహకారంతో ఈ కుట్ర పన్నిందుహైద్రాబాద్ లో పేదల బతుకులు కూల్చిందుజైలుకు పోకుండా ఉండేందుకు సాక్ష్యాలను మాయం చేసిందురేవంతు డైరెక్షన్ లో పోలీసులు చేసిన దహన ఖాండప్రమాద వశాత్తు జరిగింది కాదు, రేవంతు చేసింది.ఓటుకు నోటు కేసులో రేవంతుకు శిక్ష పడక తప్పదు, జైలుకు పోక తప్పదు.రెండున్నరేండ్ల కాలంలో కాంగ్రెస్ చేసింది గుండు సున్నామిర్యాలగూడ, భూపాలపల్లి, నిజామాబాద్ పోయిందు ముఖ్యమంత్రికానీ మెదక్ కు వచ్చేందుకు ముఖం లేదుఏడుపాయల అమ్మవారి మీద ఒట్టు వేసి మాట తప్పిందు
కాబట్టి ఆయనకు భయంరుణమాఫీ మాట తప్పి మోసం చేసిందు రైతు బంధు ఎగ్గొట్టిందుఎరువుల కరువు తెచ్చిందు రేవంతురేవంతు బూతులు మాట్లాడటం తప్ప ఒక్క మంచి పని చేయలేదురంజాన్ తోఫా కూడా ఇవ్వడం లేదుషాదీ ముబారక్ చెక్కులు రావడం లేదుతులం బంగారం దిక్కు లేదుకేసీఆర్ మైనార్టీ గురుకులాలు కట్టారుషాదీ ఖానా ఏర్పాటు చేసారుకేసీఆర్ బిఆర్ఎస్ పార్టీని సెక్యూలర్ పార్టీగా నిలబెట్టారు.హిందూ ముస్లింలను అన్నదమ్ములుగా చూసింది.రేవంతు రెడ్డి తెల్లవారితే కేసీఆర్ ని తిడుతుంటాడుకేసీఆర్ ను తిడితే, హరీశ్ రావును తిడితే పేదల కడుపు నిండుతుందాఇక్కడి ఎమ్మెల్యే చాలా గొప్పోడుఎన్నికల సమయంలో 25 గంటల కరెంటు ఇస్తా అన్నడుకనీసం 12 గంటలు కూడా రావడం లేదుఆటో డ్రైవర్లకు ఏడాదికి 12వేలు అని గుండు కొట్టిందుఉద్యోగస్థులకు డీఏ లేదు, పీఆర్సీ లేదురిటైర్డ్ ఉద్యోగులకు రిటైర్ బెన్ఫిట్స్ లేవుఅన్ని వర్గాల ప్రజలను దారుణంగా మోసం చేసిందు రేవంత్ రెడ్డిఎస్సీ, బీసీ, ఎస్టీ పిలల చదువులను ఆగం చేసిందుబీసీలకు 42శాతం రిజర్వేషన్ అని దగా చేసిందురెండు లక్షల ఉద్యోగాలని నిరుద్యోగులను మోసం చేసిందుకాంగ్రెస్ వాళ్లను గెలిపించుకో కుంటే బిల్లులు రావని బెదిరిస్తున్నరట మెదక్ లో నీ పిట్ట బెదిరింపులకు, చిల్లర బెదిరింపులకు మెదక్ పట్టణ ప్రజలు భయపడరు బెదిరిస్తే బెదిరిపోవడానికి ప్రజలు సిద్ధంగా లేరు గెలవాలి ప్రేమతో గెలవాలి అని హరీష్ రావు అన్నారు భయపడంబిల్లులు మీ జేబుల నుంచి ఇస్తున్నారా మీజాగిరాబరాబర్ బిల్లులు వస్తయి, కొట్లాడి సాధించుకుంటం అని అన్నారు ఈ కార్యక్రమంలో ఫారుక్ హుస్సేన్ మాజీ ఎమ్మెల్సీసుభాష్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ బట్టి జగపతి మల్లికార్జున్ గౌడ్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంట రెడ్డి తిరుపతి రెడ్డి పట్టణ అధ్యక్షులు మామిళ్ల ఆంజనేయులు 31 మంది వార్డు కౌన్సిలర్ సభ్యులు బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్ పార్టీ ఖేల్ ఖతం దుకాణం బంద్

**- మెదక్ ఎమ్మెల్యే మైనాంపల్లి రోహిత్ రావు**







**మెదక్ ఫిబ్రవరి 9 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
కెసిఆర్, కేటీఆర్ సొంత పార్టీ కవిత మ్మ ఇంటి ఆడపడుచు కు న్యాయం చేయని దుర్మార్గులు మెదక్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మెదక్ ఎమ్మెల్యే రోహిత్. ఈ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చే తీర్పుకు బీఆర్ఎస్ పార్టీ ఖేల్ ఖతం.. దుకాణం బంద్ కావడం ఖాయమని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ అన్నారు. సోమవారం మెదక్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల ప్రచార చివరి రోజు కార్యకర్తల కలిసి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. రాందాస్ చౌరస్తాలో మైనాంపల్లి రోహిత్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ఎలాంటి పనులు చేయకుండా ఈ మున్సిపల్ ఎన్నికల్లో అభివృద్ధి చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. సొంత ఇంటి ఆడపడుచు కవితమ్మకు న్యాయం చేయని దుర్మార్గులు కెసిఆర్ కేటీఆర్ ప్రజలకు ఏం చేస్తారని రోహిత్ రావు ప్రశ్నించారు. మెదక్ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే కేవలం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోని సాధ్యమన్న విషయాన్ని ప్రజలు మర్చిపోకూడదు అన్నారు. అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని మెదక్ మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి అన్నారు. మెదక్ పట్టణ అభివృద్ధి కోసం తాను ప్రత్యేక చొరవతో అభివృద్ధి చేసి చూపుతానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ ఎన్నికలతో బి ఆర్ఎస్ పార్టీ ఖతం అయినట్లేనని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ మెదక్ పట్టణ అధ్యక్షుడు మందుల గంగాధర్ మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు మాజీ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరు చంద్రపాల్ చిట్కుల్ మైపాల్ రెడ్డి యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పరశురామ్ గౌడ్ 31 వాడు అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అబద్ధాల కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పండి అభివృద్ధిని ఆదరించండి!

**ఐదు మున్సిపాలిటీల్లోనూ ఎగిరేది గులాబీ జెండానే: బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి**





**జిన్నారం ఫిబ్రవరి: 09(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం మరింత వేగంగా ముందుకు సాగాలంటే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలంతా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి" అని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు.జిన్నారంలో ముగిసిన సుడిగాలి ప్రచారం:మున్సిపల్ ఎన్నికల ప్రచారం చివరి రోజైన సోమవారం జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని పెద్దమ్మ గూడెం, మంగంపేట్, నల్తూర్, కొర్లకుంట, జిన్నారం వార్డులలో ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. ఆయా వార్డుల బీఆర్ఎస్ అభ్యర్థులు మరియు పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ, కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా గూడెం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ..అభివృద్ధికి చిరునామా బీఆర్ఎస్: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ఆశీస్సులతో, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గారి కృషితో పటాన్ చెరు నియోజకవర్గంలో కనీవినీ ఎరుగని అభివృద్ధి జరిగిందని గుర్తు చేశారు. ప్రతి గ్రామంలో రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు మరియు మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేశామన్నారు.కాంగ్రెస్ తీరుపై నిప్పులు: అబద్ధాల హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఈ రెండేళ్లలో సంక్షేమాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను నమ్మించి నిండా ముంచిన ఘనత కాంగ్రెస్‌దే. ఆ పార్టీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని" ఎద్దేవా చేశారు.ఐదింటికి ఐదు మావే: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గారి సమర్థవంతమైన నాయకత్వంలో నియోజకవర్గంలోని ఐదు మున్సిపాలిటీలను గెలుచుకుని తీరుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.మున్సిపాలిటీల సర్వతోముఖాభివృద్ధి కొనసాగాలంటే ప్రజలంతా నిండు మనసుతో ఆలోచించి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, వార్డు అభ్యర్థులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.


# పదేళ్లలో చేయలేని అభివృద్ధి రెండేళ్లలో చేశాం మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావు





**మెదక్ ఫిబ్రవరి 9 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
మిగిలిన మూడేళ్లలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్త మెదక్ దోపిడి దొంగ హరీష్ రావు మాటలు నమ్మొద్దుహరీష్ రావు వల్లే మెదక్ వెనుకబాటుకు– కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు  పదేళ్లలో మెదక్ ప్రజల నిధులను దోచుకెళ్లి సిద్దిపేటను అభివృద్ధి చేసుకున్న హరీష్ రావు పెద్ద మోసగాడని.. మళ్లీ హరీష్ రావు మాటలు నమ్మి మోసపోకుండా ప్రజలు హరీష్ రావును తరిమికొట్టాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు అన్నారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రచారం చివరి రోజు సోమవారం మెదక్, రామయ్య పేట పట్టణాల్లో  ర్యాలీ నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడారు. గత 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ మెదక్ ను అన్ని విధాలుగా వెనుకబాటు గురిచేసి మెదక్ లో ఉన్న కార్యాలయాలను సిద్దిపేటకు తరలించిన పెద్ద మోసగాడు హరీష్ రావు అని ఆయన అన్నారు. మెదక్ ను అభివృద్ధి చేయకుండా ఈ ఈ ప్రాంతంలో వెనుకబాటుకు గురిచేసిన దొంగ హరీష్ రావు అన్నారు. పదేళ్లలో ఏ ఒక పని కూడా చేయకుండా సిద్దిపేటకు  నిధులు దోచుకెళ్లి హరీష్ రావు మెదక్ ఎలా అభివృద్ధి చెందుతుందని ఆయన ప్రశ్నించారు. గతంలో ప్రశ్నించేవారు లేకపోవడంతో ఈ ప్రాంతపు వచ్చిన నిధులు, కార్యాలయాలు సిద్దిపేటకు తీసుకెళ్లి మరింత దయనీయంగా తయారు చేశారన్నారు. తాము అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే మెదక్ పట్టణ అభివృద్ధికి 50 కోట్ల నిధులు మంజూరు చేయించి పనులు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే ఏడుపాయల దుర్గామాత ఆలయానికి సీఎం రేవంత్ రెడ్డి తీసుకువచ్చి ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఆయన నిధులు నిధులు బజ్జీలు చేశారని అన్నారు. అలాగే రామాయంపేటను డివిజన్ కేంద్రంగా ప్రకటించినప్పటికీ అది కేవలం ప్రకటనలకే పరిమితమై నిలిచిపోగా అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రత్యేక డివిజన్ కోసం అధికారులకు వద్దకు వెళ్లి వారితో మాట్లాడించి రామయంపేట డివిజన్  కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. మరో మూడేళ్లలో నిధులు మంజూరు చేయించి ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు నెరవేరుస్తామని ఆయన అన్నారు.. హరీష్ రావు దొంగ మాటలు విని మోసపోకుండా ప్రజలు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే రోహిత్, కాంగ్రెస్ నాయకులు ఆంజనేయ గౌడ్  పరశురామ్ గౌడ్ మందుల గంగాధర్ మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ కార్యకర్తలు నాయకులుపాల్గొన్నారు.

# గేమింగ్ పేరుతో రూ.5 వేల కోట్ల స్కామ్.. బయటపెట్టిన పోలీసులు.



**హైదరాబాద్, ఫిబ్రవరి 9:** నగరంలో భారీ ఆన్‌లైన్ గేమింగ్ స్కామ్ ( గుట్టును పోలీసులు రట్టు చేశారు. దుబాయ్ కేంద్రంగా ఆన్‌లైన్ గేమింగ్ స్కామ్ జరిగినట్లు ప్రాథమిక విచారణలో బయటపడింది. డొల్ల కంపెనీలకు రూ.5వేల కోట్లు మళ్లించినట్టు గుర్తించారు. ఫిన్‌టెక్ ప్లాట్‌ఫామ్‌లు, రెంటెడ్ బ్యాంక్ అకౌంట్ల ద్వారా ఈ అక్రమ లావాదేవీలు జరిగినట్లు తెలుస్తోంది. జీఎస్టీ ఎగవేతకు ఎస్క్రో ఖాతాలను దుర్వినియోగం చేసినట్టు పోలీసులు గుర్తించారు. ఫిన్‌టెక్ సంస్థలు, రేస్‌జీ–ఈటీ247 వంటి వెబ్‌సైట్ల ద్వారా అక్రమ దందా నడిచినట్లు బయటపడింది.బ్యాంకింగ్ ఏపీఐలను అక్రమంగా ఉపయోగించి, ఆడిట్‌కు దొరక్కుండా నిందితులు జాగ్రత్త పడ్డారని పోలీసులు తెలిపారు. రియల్ మనీ గేమింగ్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా భారీ మొత్తాలు షెల్ కంపెనీలకు మళ్లించినట్టు విచారణలో వెల్లడైంది. ఈ స్కామ్‌లో కీలక నిందితులుగా ఉన్న 'విగోఫిన్ డిజిటల్ సొల్యూషన్స్' డైరెక్టర్లు వైఎస్ ప్రభుకుమార్, రాజశేఖర్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. ప్రస్తుతం వీరిద్దరినీ పోలీసులు విచారిస్తున్నారు. విచారణలో ఈ స్కామ్‌కు సంబంధించి మరిన్ని కీలక విషయాలు బయటకు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# చిట్కుల్‌లో కాంగ్రెస్ ప్రభంజనం.. జనసంద్రంగా మారిన నీలం మధు ర్యాలీ

**- కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యం.. మీ ఇంటి బిడ్డగా భరోసా ఇస్తున్నా: నీలం మధు ముదిరాజ్**





**పటాన్‌చెరు ఫిబ్రవరి:09(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారం చివరి రోజున చిట్కుల్ గ్రామం జనసంద్రోహంగా మారింది. మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీకి ప్రజలు అపూర్వ స్పందన తెలిపారు. జై కాంగ్రెస్ నినాదాలతో మున్సిపాలిటీ వీధులన్నీ హోరెత్తాయి.ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ మరియు పలు కాలనీలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు నీలం కవిత, సంగన్న జ్యోతి, సుంకరి రవీందర్  గెలుపును కాంక్షిస్తూ నీలం మధు ముదిరాజ్ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ, మహిళలకు అభివాదం చేస్తూ కాంగ్రెస్ హస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ..అభివృద్ధి బాధ్యత నాది: "ప్రతి ఎన్నికల్లో నాకు అండగా నిలబడుతున్న చిట్కుల్ వాసుల ప్రేమను ఎన్నటికీ మర్చిపోలేను. మీ ఇంటి బిడ్డగా నన్ను ఆశీర్వదించండి.. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే మీ వార్డుల అభివృద్ధి, సంక్షేమ బాధ్యతలను నేనే స్వయంగా చూసుకుంటానని భరోసా ఇస్తున్నాను."రూ. 15 కోట్ల ప్రత్యేక నిధులు: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం కట్టుబడి ఉందన్నారు. మున్సిపాలిటీల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా 15 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించామని, అధికార పార్టీ గెలిస్తేనే ఈ ప్రాంతం ఆదర్శంగా మారుతుందని స్పష్టం చేశారు.ఖాయమైన విజయం: ప్రజల నుంచి వస్తున్న ఈ అపూర్వ స్పందన చూస్తుంటే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమైపోయిందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ ప్రచార ర్యాలీలో మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని నీలం మధు గారికి మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు వేలాది మంది ప్రజలు పాల్గొన్నారు.

# అమీన్‌పూర్‌లో రెవెన్యూ అధికారుల తీరుపై నిప్పులు చెరుగుతున్న స్థానికులు -- పేదలకు ఒక న్యాయం, పెద్దలకు ఒక న్యాయమా?





**అమీన్‌పూర్ ఫిబ్రవరి :09(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
అమీన్‌పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని ప్రభుత్వం సర్వే నెంబర్ 993లో రెవెన్యూ అధికారులు చేపట్టిన కూల్చివేతలు తీవ్ర ఉద్రిక్తతకు దారితీశాయి. గత నాలుగు ఏళ్లుగా అన్ని రకాల పన్నులు   చెల్లిస్తూ, నివాసం ఉంటున్న నిరుపేదల ఇళ్లను కనికరం లేకుండా కూల్చివేయడంపై స్థానికులు మండిపడుతున్నారు.స్థానికుల ప్రధాన ఆరోపణలు:1 పక్షపాత వైఖరి: రాత్రికి రాత్రే ప్రభుత్వ స్థలాల్లో వెలిసిన అక్రమ కట్టడాలకు 'మరుసున్నం' వేసి, హడావిడిగా మనుషులను దించి ఆక్రమణలను కాపాడుతున్నారని, అటువంటి వాటిని అధికారులు ఎందుకు వదిలేస్తున్నారని బాధితులు ప్రశ్నిస్తున్నారు.2 వీకెండ్ కబ్జాలు: శనివారం, ఆదివారాలు వస్తే చాలు అమీన్‌పూర్ ప్రభుత్వ భూముల్లో అక్రమ కట్టడాలు జోరుగా సాగుతున్నాయని, అధికారుల కళ్లముందే ఇవి జరుగుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీస్తున్నారు.3 ముందస్తు సమాచారం లేదు: ఏళ్ల తరబడి నివాసం ఉంటున్న వారి ఇంట్లోని సామాన్లను కూడా బయటకు తీసుకోనివ్వకుండా, కనీసం నోటీసులు ఇవ్వకుండా కూల్చివేయడం వెనుక ఉన్న మతలబు ఏమిటని ఎమ్మార్వో వెంకటేష్ గారిని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.ఎమ్మార్వో వివరణ కోరుతున్న బాధితులు:ఉన్నవారికి ఒక న్యాయం, లేనివారికి ఒక న్యాయమా?" అంటూ బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారీ సర్వే నెంబర్ అయిన 993లో సెలవు దినాల్లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై తక్షణమే స్పందించి, పూర్తిస్థాయి విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. రెవెన్యూ యంత్రాంగం కేవలం పేదల ఇళ్ల మీదనే ప్రతాపం చూపిస్తోందని, అసలైన కబ్జాదారులను వదిలేస్తున్నారని విలేకరుల సాక్షిగా ఆరోపించారు.ఈ వ్యవహారంపై ఎమ్మార్వో గారు తక్షణమే స్పందించి, పక్షపాతం లేని విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# రేవంత్ రెడ్డి జైలుకు పోవడం కాయం మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు





**మెదక్ ఫిబ్రవరి 9 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** అందుకే  ఫోరెన్సిక్ ల్యాబ్ ను దగ్ధం చేసిందుజైలుకు పోకుండా ఉండేందుకు సాక్ష్యాలు మాయం చేసిందుప్రమాదవశాత్తు జరిగింది కాదు.. రేవంతు డైరెక్షన్ లో జరిగిన ప్రమాదం అదిలిమెదక్ పట్టణంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి రాందాస్ వరకు బారు ర్యాలీ తీశారు అనంతరం మెదక్ రాందాస్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన బి.ఆర్.ఎస్ కార్నర్ సభలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి హరీశ్ మాట్లాడుతూఫోరెన్సిక్ ల్యాబ్ జరిగిన అగ్ని ప్రమాదం వెనుక రేవంత్ రెడ్డి హస్తం ఉంది.ఓటుకు నోటు కేసులో దొరికిపోయిన దొంగజైలుకు పోయే సమయం దగ్గరకు వచ్చింది అందుకే సాక్ష్యాలు మాయం చేసేందుకు హైద్రాబాద్ లో ఫోరెన్సిక్ ల్యాబ్ ను దగ్ధం చేసిందుపోలీసుల సహకారంతో ఈ కుట్ర పన్నిండుహైద్రాబాద్ లో పేదల బతుకులు కూల్చిండు జైలుకు పోకుండా ఉండేందుకు సాక్ష్యాలను మాయం చేసిండు రేవంతు డైరెక్షన్ లో పోలీసులు చేసిన దహన ఖాండప్రమాద వశాత్తు జరిగింది కాదు, రేవంతు చేసింది.ఓటుకు నోటు కేసులో రేవంతుకు శిక్ష పడక తప్పదు, జైలుకు పోక తప్పదు. రెండున్నరేండ్ల కాలంలో కాంగ్రెస్ చేసింది గుండు సున్నామి ర్యాలగూడ, భూపాలపల్లి, నిజామాబాద్ పోయిండు ముఖ్యమంత్రికానీ మెదక్ కు వచ్చేందుకు ముఖం లేదుఏడుపాయల అమ్మవారి మీద ఒట్టు వేసి మాట తప్పిండు కాబట్టి ఆయనకు భయంరుణమాఫీ మాట తప్పి మోసం చేసిండురైతు బంధు ఎగ్గొట్టిండుఎరువుల కరువు తెచ్చిండు రేవంతురేవంతు బూతులు మాట్లాడటం తప్ప ఒక్క మంచి పని చేయలేదురంజాన్ తోఫా కూడా ఇవ్వడం లేదుషాదీ ముబారక్ చెక్కులు రావడం లేదుతులం బంగారం దిక్కు లేదుకేసీఆర్ మైనార్టీ గురుకులాలు కట్టారుషాదీ ఖానా ఏర్పాటు చేసారుకేసీఆర్ బిఆర్ఎస్ పార్టీని సెక్యూలర్ పార్టీగా నిలబెట్టారు.హిందూ ముస్లింలను అన్నదమ్ములుగా చూసింది.రేవంతు రెడ్డి తెల్లవారితే కేసీఆర్ ని తిడుతుంటాడుకేసీఆర్ ను తిడితే, హరీశ్ రావును తిడితే పేదల కడుపు నిండుతుందాఇక్కడి ఎమ్మెల్యే చాలా గొప్పోడుఎన్నికల సమయంలో 25 గంటల కరెంటు ఇస్తా అన్నడుకనీసం 12 గంటలు కూడా రావడం లేదుఆటో డ్రైవర్లకు ఏడాదికి 12వేలు అని గుండు కొట్టిండుఉద్యోగస్థులకు డీఏ లేదు, పీఆర్సీ లేదురిటైర్డ్ ఉద్యోగులకు రిటైర్ బెన్ఫిట్స్ లేవుఅన్ని వర్గాల ప్రజలను దారుణంగా మోసం చేసిండు రేవంత్ రెడ్డిఎస్సీ, బీసీ, ఎస్టీ పిలల చదువులను ఆగం చేసిండుబీసీలకు 42శాతం రిజర్వేషన్ అని దగా చేసిండురెండు లక్షల ఉద్యోగాలని నిరుద్యోగులను మోసం చేసిండుకాంగ్రెస్ వాళ్లను



గెలిపించుకోకుంటే బిల్లులు రావని బెదిరిస్తున్నరటమెదక్ లో నీ పిట్ట బెదిరింపులకు, చిల్లర బెదిరింపులకు మెదక్ పట్టణ ప్రజలు భయపడరు బెదిరిస్తే బెదిరిపోవడానికి ప్రజలు సిద్ధంగా లేరు గెలవాలి ప్రేమతో గెలవాలి అని హరీష్ రావు అన్నారు భయపడంబిల్లులు మీ జేబుల నుంచి ఇస్తున్నారా మీజాగిరాబరాబర్ బిల్లులు వస్తయి, కొట్టాడి సాధించుకుంటం అని అన్నారు బి ఆర్ ఎస్ 31 మంది అభ్యర్థులను కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన మెదక్ పట్టణ ఓటర్లను కోరారు ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీఫారుక్ హుస్సేన్ మాజీ ఎమ్మెల్సీసుభాష్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ బట్టి జగపతి మల్లికార్జున్ గౌడ్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంట రెడ్డి తిరుపతి రెడ్డి పట్టణ అధ్యక్షులు మామిళ్ల ఆంజనేయులు 31 మంది వార్డు కౌన్సిలర్ సభ్యులు బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..